### బేస్‌బాల్ పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

ఆర్మూర్, డిసెంబర్ 2: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవితదివాకర్ తెలిపారు. ఈ నెల 2వ తేదీనుంచి 5వ తేదీవరకు గుంటూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్-14 పోటీలకు ఎంపికైనట్లు ఆమె చెప్పారు. ఎంపికైన వారిలో 7వ తరగతి చదువుతున్న విజయ్, రాహుల్, శిరీషలు ఉన్నారని అన్నారు. వీరిని పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత అభినందించారు.

ఆంధ్రజ్యోతి
తేదీ: 3-12-2005

83/05

### జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నీ విజేతలు ఆర్మూర్, నిజామాబాద్ జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త): జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల క్రీడల్లో భాగంగా జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అండర్ 17 బాలుర విభాగంలో ఆర్మూర్ జోన్ ప్రథమ స్థానంలో నిలిచింది........................ జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడామైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించినట్లు స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి ఆకుల కిష్టయ్య తెలిపారు..........

బాలికల జట్టు: సుమ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు..........

అండర్ 17 బాలికల జట్టు: హర్షిణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు...........

వార్త
తేదీ: 3-12-2005

84/05

### రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ టోర్నీకి జిల్లా జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త): రాష్ట్రస్థాయి జూనియర్ అంతర్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్‌కు జిల్లా జట్లను ఎంపికచేసినట్లు జిల్లా వాలీబాల్ సంఘం కార్యదర్శి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు................

ఎంపికైన బాలుర జట్టు: ........... సంజీవ్, అజారుద్దీన్ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.........

బాలికల జట్టు: ........... ఎస్. హర్షిణి, మనస్విని (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.........

వార్త
తేదీ: 3-12-2005

85/05

### రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీకి జిల్లా జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 2 (న్యూస్‌టుడే): జిల్లాస్థాయి అంతర్ పాఠశాలల అండర్-14, అండర్-17 బాలబాలికల వాలీబాల్ ఎంపిక పోటీలు శుక్రవారం ఇక్కడి స్పోర్ట్స్ అథారిటీ మినిస్టేడియంలో జరిగాయి.............

అండర్-17 విభాగం:.......

బాలికల జట్టు: ......... సుమ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.

అండర్-14 విభాగం:.......

బాలికల జట్టు: ......... హర్షిణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.

ఈనాడు
తేదీ: 3-12-2005

86/05

### రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 5 (న్యూస్‌టుడే): విశాఖపట్టణంలో ఈ నెల 9 నుంచి 11 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడల హాకీ..... జట్లను జిల్లా క్రీడా మండలి ఖరారు చేసింది....

హాకీ బాలికల జట్టు:........................ డి. ఉమారాణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) లు ఎంపికయ్యారు. మేనేజర్‌గా డి. హన్మంతు వ్యవహరిస్తారు.

ఈనాడు
తేదీ: 6-12-2005

87/05

### రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు ఆర్మూర్ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, డిసెంబర్ 5 (ఆన్‌లైన్): ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కవితాదివాకర్ తెలిపారు. కె. మనస్విని, ఎస్. హర్షిణి, విజయకుమారి, అజారుద్దీన్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 8 నుంచి 11 వరకు కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలో జరుగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో 18 సంవత్సరాలలోపు విభాగంలో పాల్గొంటారని ఆమె తెలిపారు.

ఆంధ్రజ్యోతి
తేదీ: 6-12-2005

88/05

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఆర్మూర్ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త): ఈనెల 8 నుండి 11వరకు కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖనిలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 18 సంవత్సరాల వాలీబాల్ పోటీలకు ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితా దివాకర్ సోమవారం తెలిపారు. సయ్యద్ అజారుద్దీన్, కె. మనస్విని, ఎస్. హర్షిణి, జి. విజయకుమారి ఎంపికయ్యారన్నారు. బోధన్‌లోని విజయ్‌సాయి కళాశాలలో ఈ నెల 2 నుండి 6 వరకు జరుగుతున్న శిక్షణ శిబిరంలో పాల్గొంటు శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రమోటర్ అమృతలత అభినందించారు.

వార్త
తేదీ: 6-12-2005

89/05








### అంతర్ పాఠశాలల బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త): ఈ నెల 9 నుండి కడపలో జరుగనున్న అంతర్ పాఠశాలల బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌కు జిల్లానుండి బాలబాలికల జట్లను సిద్ధం చేసినట్లు ఎస్.జి.ఎఫ్. కార్యదర్శి కిష్టయ్య తెలిపారు.

అండర్ 14 బాలికల జట్టు: ....... స్పందన, హర్షిణి.....

అండర్ 14 బాలుర జట్టు: ....... ఓమర్ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.

వార్త
తేదీ: 7-12-2005

90/05

### రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల సాఫ్ట్‌బాల్, బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 6 (ఆన్‌లైన్): ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీవరకు పశ్చిమ గోదావరి జిల్లాలోని నర్సాపూర్‌లో నిర్వహించనున్న అండర్-14, 17 సాఫ్ట్‌బాల్ (బాలబాలికలు), 9 నుంచి 11 వరకు కడపలో జరుగు అండర్-14 బాస్కెట్‌బాల్ (బాలబాలికలు) జిల్లా జట్లను రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల పోటీలకు గాను ఖరారు చేసినట్లు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎ. కిష్టయ్య తెలిపారు............

సాఫ్ట్ బాల్ అండర్-14: బాలుర జట్టు:... టి. నితిన్‌కుమార్, ఒ. ప్రతాప్, టి. దీపక్.

బాలికలజట్టు: స్పందన, జి. సౌమ్య....

అండర్-17: బాలుర జట్టు:... సునీల్, షాబాజ్...

బాలికలజట్టు: సుమ.........

అండర్-14 బాస్కెట్ బాల్ బాలుర జట్టు:..... ఓమర్.....

బాలికలజట్టు: స్పందన, హర్షిణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపిక కాగా బాల బాలికల జట్లకు కోచ్ కమ్ మేనేజర్‌గా శ్యాం (విజయ్ హైస్కూల్, నిజామాబాద్)లు వ్యవహరిస్తారని ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. కిష్టయ్య తెలి పారు.

ఆంధ్రజ్యోతి
తేదీ: 7-12-2005

91/05

## వాలీబాల్ పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, డిసెంబర్ 23 (ప్రభాత వార్త): ఈ నెల 26 నుండి 29 వరకు ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ వాలీబాల్ పోటీలకు ఆర్మూర్ మండలం మామిడి పల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎస్. సుమళిక, హర్షిణి, మనస్విని, ప్రవళిక, సౌమ్య, ఆదిలక్ష్మి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సంస్థ వ్యవస్థాపకురాలు అమృతలత అభినందించారు.

**వార్త**

**తేదీ: 24-12-2005**

109/05

## రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు మామిడిపల్లి విద్యార్థినిలు

ఆర్మూర్ రూరల్, డిసెంబర్ 23 (ఆన్‌లైన్): ఆర్మూర్ మండలం మామిడి పల్లిలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినిలు ఎస్. హర్షిణి, కె. మనస్విని, టి. ప్రవళిక, సౌమ్య, సుమాలిక, ఆదిలక్ష్మి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవితాదివాకర్ తెలిపారు. ఈనెల 26 నుంచి 29 వరకు ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను పాఠశాల ప్రమోటర్ అమృతలత అభినందించారు.

**ఆంధ్రజ్యోతి**

**తేదీ: 24-12-2005**

110/05

## రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీకి విజయ్ స్కూల్ విద్యార్థినిలు ఎంపిక

ఆర్మూర్, డిసెంబర్ 24 (కె.ఎన్.ఎన్): ఈ నెల 26 నుండి 29 వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీకి ఆర్మూర్ మండలం మామిడి పల్లికి చెందిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎస్. హర్షిణి (జిల్లా కెప్టెన్) కె. మనస్విని, టి. ప్రవళిక, జి. సౌమ్య, ఎస్. సుమాలిక, ఆదిలక్ష్మి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి. కవితాదివాకర్ ఆంధ్రప్రభతో తెలిపారు. విద్యార్థుల ఎంపికపట్ల పి.ఇ.టీలు యం. గంగామోహన్, సుజాతలను విద్యా సంస్థల వ్యవస్థాపకురాలు అమృతలత వారిని అభినందించారు.

**ఆంధ్రప్రభ**

**తేదీ: 25-12-2005**

111/05



*T. Kavya - III A1 winner in Dist. Level Chess -(2006-07)*

## త్రోబాల్ టోర్నీకి జిల్లా జట్లు సిద్ధం



**రాష్ట్రస్థాయి త్రోబాల్ టోర్నీకి ఎంపికైన బాలికల జట్టు**

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 25 (ప్రభాతవార్త): ఈ నెల 26 నుండి 28 వరకు గోదావరి ఖనిలో జరుగనున్న రాష్ట్రస్థాయి త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు పోటీలకు బయలుదేరి వెళ్ళారన్నారు.

ఎంపికైన జిల్లా బాలబాలిక జట్లు:

బాలురు: ............ జుబేర్‌ఖాన్......

బాలికల జట్టు : ............... నవీన, అగ్నిజ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) లు ఎంపికయ్యారు.

**వార్త**

**తేదీ: 26-12-2005**

112/05

## రాష్ట్రస్థాయి త్రోబాల్ టోర్నీకి జిల్లా జట్లు



**రాష్ట్రస్థాయి త్రోబాల్ టోర్నీకి ప్రాతినిధ్యం వహించడంలో జిల్లా బాలికల జట్టు**

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 25 (న్యూస్‌టుడే): కరీంనగర్ జిల్లా గోదావరి ఖనిలో ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే 19వ రాష్ట్రస్థాయి జూనియర్ (అండర్-16) బాలబాలికల త్రోబాల్ టోర్నీకి జిల్లా జట్ల ఎంపిక పూర్తయింది.... జాబితాను జిల్లా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. చంద్రశేఖర్ రావు వెల్లడించారు.

బాలికల జట్టు : ............... నవీన, అగ్నజ.

బాలుర జట్టు: ............ జుబేర్ ఖాన్...... (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) లు ఎంపికయ్యారు...... జట్టు కోచ్ కమ్ మేనేజర్‌గా బి. సాయిలు (నిజామాబాద్) లు వ్యవహరిస్తున్నారు.

**ఈనాడు**

**తేదీ: 26-12-2005**

113/05

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు విజయ్ హైస్కూల్ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, డిసెంబర్ 25 (ప్రభాత వార్త): డిసెంబర్ 26 నుండి 28 వరకు కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ అసోసియేషన్ త్రోబాల్ పోటీలకు ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితాదివాకర్ ఆదివారం తెలిపారు. నవీన, శిరీష, జుబేర్‌ఖాన్‌లు ఎంపికయ్యారన్నారు. వీరు అక్టోబర్‌లో రాజమండ్రిలో జరిగిన త్రోబాల్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను ఈ సందర్భంగా సెక్రెటరీ అమృతలత అభినందించారు.

**వార్త**

**తేదీ: 26-12-2005**

114/05

## త్రోబాల్ టోర్నీకి జిల్లా జట్లు

నిజామాబాద్ (స్పోర్ట్స్), డిసెంబర్ 25 (ఆన్‌లైన్): గోదావరిఖనిలో సోమవారం ప్రారంభమయ్యే 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు గాను జిల్లా జట్లు ఆదివారం మధ్యాహ్నం పయనమయ్యాయి. రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొనే బాలబాలికల జట్ల ఎంపిక ప్రక్రియను 22వ తేదీన నిర్వహించినట్లు జిల్లా త్రోబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొనే క్రీడాకారుల వివరాలు ఇలా ఉన్నాయి.

బాలుర జట్టు: ............ జుబేర్ ఖాన్......

బాలికల జట్టు : ............... నవీన, అగ్నజ. (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) లు రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొంటుండగా బాల బాలికల జట్ల కోచ్‌కమ్ మేనేజర్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి. సాయిలు, సునీతలు వ్యవహరిస్తున్నారని చంద్రశేఖర్ తెలిపారు.

**ఆంధ్రజ్యోతి**

**తేదీ: 26-12-2005**

115/05



## ఇంటర్ డిస్ట్రిక్ట్ వాలీబాల్ టోర్నీకి జిల్లా జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్ డిసెంబర్ 26 (ప్రభాతవార్త): సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లానుండి బాల బాలికలతో కూడిన జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఉమా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు....... ఈ పోటీలు నిర్మల్‌లో జరుగనున్నాయన్నారు.

**బాలురజట్టు:**........................

**స్టాండ్‌బైగా:** ...... సయ్యద్ అజారుద్దీన్.

**బాలికలజట్టు:** సుమలిక, ఎస్. హర్షిణి, టి. ప్రవళిక, కె. మనస్విని, జి. సౌమ్య.

**స్టాండ్‌బైగా:** ...... జి. ఆదిలక్ష్మి, (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు. బాలికల జట్టు కోచ్ కమ్ మేనేజర్‌గా ఎం. సుజాత (పి.ఇ.టి, ఆర్మూర్) ఎం. గంగామోహన్ (పి.ఇ.టి ఆర్మూర్)లు వ్యవహరిస్తారు.

**వార్త**

**తేదీ: 27-12-2005**

116/05

## రాష్ట్ర సబ్ జూనియర్ వాలీబాల్ టోర్నీకి జిల్లా జట్లు



**రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్న జిల్లా బాలురు, బాలికల జట్టు**

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 26 (న్యూస్‌టుడే): ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల వాలీబాల్ టోర్నీకి జిల్లా జట్లు ఖరారయ్యాయి.......

బాలికల జట్టు: ఎస్. హర్షిణి, ప్రవళిక, మనస్విని, సౌమ్య........ సుమాలిక (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు. జట్టు మేనేజర్‌గా ఎం. సుజాత, కోచ్‌గా ఎం. గంగామోహన్‌లు వ్యవహరిస్తున్నారు.

**ఈనాడు**

**తేదీ: 27-12-2005**

117/05

## రాష్ట్రస్థాయి క్రీడలకు జిల్లా ఫుట్‌బాల్, వాలీబాల్ జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్ డిసెంబర్ 28 (న్యూస్‌టుడే): కృష్ణాజిల్లా మైలారంలో జనవరి 4 నుంచి 7వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే జిల్లా ఫుట్‌బాల్, వాలీబాల్ జట్లను బుధవారం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ప్రసాద్ వెల్లడించారు...........

**వాలీబాల్ (బాలికల జట్టు):** ........... సుమ, ఎస్. హర్షిణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపిక కాగా రాజాగౌడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

**ఈనాడు**

**తేదీ: 29-12-2005**

118/05

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 28: కష్ణాజిల్లాలోని మైలవరంలో 2006 జనవరి 4 నుండి 7వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి రూరల్ ఫుట్‌బాల్, వాలీబాల్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి శివరామ్‌ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.......... బాలికల విభాగం టీమ్‌లో...... ఎస్. హర్షిణి, సుమ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారని తెలిపారు.

**ఆంధ్రభూమి**

**తేదీ: 29-12-2005**

120/05

## రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడలకు జిల్లా జట్లు ఖరారు.

నిజామాబాద్ (స్పోర్ట్స్): డిసెంబర్ 28 (ఆన్‌లైన్): జనవరి 4 నుంచి 7 వరకు కృష్ణాజిల్లాలోని మైలారంలో జరిగే రాష్ట్రస్థాయి గ్రామీణ వాలీబాల్ (బాలబాలికలు), ఫుట్‌బాల్ (బాలురు) పోటీలకు గాను జిల్లా జట్లను ఖరారు చేసినట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డిఎస్. ఆర్. ప్రసాద్ తెలిపారు......... వివరాలు ఇలా ఉన్నాయి.......................

బాలికల జట్టు:........... ఎస్. హర్షిణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) ఎంపికయ్యారు.

**ఆంధ్రజ్యోతి**

**తేదీ: 29-12-2005**

121/05



## రాష్ట్రస్థాయి రూరల్ క్రీడలకు జిల్లా జట్లు ఇవే...

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త): కృష్ణాజిల్లాలోని మైలవరంలో జరుగనున్న రాష్ట్రస్థాయి రూరల్ ఫుట్‌బాల్, వాలీబాల్ టోర్నమెంట్‌కు జిల్లా నుండి బాల బాలికలతో కూడిన జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డి. ప్రసాద్ తెలిపారు..........

బాలికల జట్టు:......... ఎస్. హర్షిణి (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) ఎంపికయ్యారు........ ఈ జట్టుకు మేనేజర్‌గా రాజాగౌడ్ వ్యవహరిస్తారు.

**వార్త**

**తేదీ: 29-12-2005**

119/05










*K. Akhila - IX A1 & S. Nageshwar - X A1 - under 17 National Base-Ball team - 2005-06*



*Dist. team in Chess bagged 3rd place in state*

## సామాజిక చైతన్యానికి క్రీడలు దోహదం

జిల్లా యువజన సంక్షేమాధికారి మధుకర్‌బాబు



ప్రారంభ సభలో మాట్లాడుతున్న జిల్లా యువజన సంక్షేమాధికారి మధుకర్ బాబు, టోర్నీలో పాల్గొన్న పిల్లలు

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 28 (న్యూస్‌టుడే): సామాజిక చైతన్యానికి క్రీడలు దోహద పడతాయని జిల్లా యువజన సంక్షేమాధికారి మధుకర్ బాబు అన్నారు... నగరంలోని ముదిరాజ్ సంఘ భవనంలో పి.వై.ఎల్. ఆధ్యర్యంలో జరిగిన వేముల పల్లి కిరణ్ స్మారక జిల్లాస్థాయి చెస్‌పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.................... అండర్-12 విభాగంలో.......... యశ్వంత్ మూడోస్థానం (విజయ్ హైస్కూల్, ఆర్మూర్) ఇదే పాఠశాలకు చెందిన రెండవ తరగతి విద్యార్థిని సి.హెచ్. రమ్య గెలుచుకున్నారు.

ఈనాడు

తేదీ: 29-1-2006

10/06

## కిరణ్ కుమార్ స్మారక పోటీలు ప్రారంభం



చెస్ పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు

నిజామాబాద్ (స్పోర్ట్స్), జనవరి 28 (ఆన్‌లైన్): జిల్లాస్థాయి కిరణ్ కుమార్ స్మారక పోటీలు శనివారం నగరంలోని ముదిరాజ్ గల్లి ముదిరాజ్ సంఘంలో ప్రారంభమయ్యాయి. జిల్లా పివైఎల్ ఆధ్వర్యంలో అండర్-14 ఓపెన్‌లుటు ఆల్ కేటగిరిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి మధుకర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా పివైఎల్ జిల్లా కార్యదర్శి నీలం సాయిబాబ, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు పరుచూరి శ్రీధర్, పివైఎల్ నాయకుడు కృష్ణాగౌడ్, రవి, సత్యం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. .... అండర్-14 కేటగిరిలో..... ఆర్మూర్ విజయ్ హైస్కూల్‌కు చెందిన ఎన్. యశ్వంత్ మూడవ స్థానంలో నిలువగా, సి.హెచ్. రమ్యకు ప్రత్యేక బహుమతికి నిర్వాహకులు ఎంపికచేశారు.

ఆంధ్రజ్యోతి

తేదీ: 29-1-2006

11/06

## జిల్లాస్థాయి చెస్ పోటీలు ప్రారంభం



జిల్లాస్థాయి చెస్‌పోటీలు ప్రారంభించి, అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తున్న యువజన సంక్షేమ అధికారి మధుకర్ బాబు

నిజామాబాద్ రూరల్, జనవరి 28, పివైఎల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కిరణ్ స్మారక జిల్లాస్థాయి చెస్ పోటీలను శనివారం జిల్లా యువజన సంక్షేమ అధికారి మధుకర్‌బాబు ప్రారంభించారు... ............ ఈ సభలో పివైఎల్ జిల్లా కార్యదర్శి కృష్ణాగౌడ్, పట్టణాధ్యక్షుడు రవి, నాయకులు వనమాల సత్యం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు........... ఈ పోటీల్లో 32మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-12 ప్రైజ్‌లో ప్రథమ స్థానంలో...... ఆర్మూర్ స్కూల్‌కు చెందిన ఎస్. యశ్వంత్‌లు నిలిచారు.

ఆంధ్రభూమి

తేదీ: 29-1-2006

12/06

## జిల్లాస్థాయి చెస్ పోటీల్లో మోహన్ ప్రతిభ

నిజామాబాద్ (స్పోర్ట్స్), జనవరి 29 (ప్రభాతవార్త): ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్ స్మారక జిల్లాచెస్ పోటీల్లో......... 14 సంవత్సరాల లోపు విద్యార్థులకు నిర్వహించిన పోటీల లో...... యశ్వంత్, ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. రమ్యకు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. విజేతలకు ఈనెల 31న బహుమతులను అందజేస్తామని యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సాయిబాబా తెలిపారు.

వార్త

తేదీ: 30-1-2006

13/06

## కిరణ్‌కుమార్ స్మారక చెస్ పోటీల్లో మోహన్, మహేశ్‌ల ప్రతిభ

ఇందూర్, జనవరి 29: ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి చెస్‌పోటీల్లో........ 14 సంవత్సరాలలోపు విభాగంలో యశ్వంత్ ప్రథమ, ద్వితీయ తృతీయస్థానంలో గెలుపొందారు. మంచి ప్రతిభ కనబర్చిన రమ్యకు ప్రోత్సాహక బహుమతి ప్రకటించారు. చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 3న అర్సపల్లిలో జరిగే కిరణ్‌స్మారక సభలో బహుమతులు అందించనున్నట్లు పి.వై.ఎల్. జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం సాయిబాబా ఈ సందర్భంగా వెల్లడించారు.

ఆంధ్రభూమి

తేదీ: 30-1-2006

14/06




## కిరణ్ కుమార్ స్మారక చెస్ విజేత

నిజామాబాద్ (స్పోర్ట్స్), జనవరి 29 (ఆన్‌లైన్): గత రెండు రోజులుగా నగరంలో నిర్వహించిన కిరణ్‌కుమార్ స్మారక చెస్ పోటీలు........... ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు...... 14 సం॥ లోపు కేటగిరిలో....... యశ్వంత్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. గెలుపొందిన క్రీడాకారులకు 31వ తేదీ అర్సపల్లిలో జరిగే కిరణ్ కుమార్ స్మారక సభలో బహుమతులు అందజేస్తామని జిల్లా పి.వైఎల్ కార్యదర్శి నీలం సాయిబాబా తెలిపారు.

ఈనాడు

తేదీ: 30-1-2006

15/06





*Winners in March past at Mandal Tournaments - 2005-06*



Alekhya - IX A1, winner in National Level Classical Dance Competition

## చదరంగంలో రాణిస్తున్న యశ్వంత్, కీర్తన

(కె.ఎన్.ఎన్) ఆర్మూర్, ఫిబ్రవరి 1; ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్లో విద్యనభ్యసిస్తున్న ఎన్. యశ్వంత్, చిలుక రమ్య, కీర్తనలు చదరంగం ఆటలో తమతమ ప్రతిభ కనబర్చుతు క్రీడాభిమానులను అచ్చెరువొందిస్తున్నారు. చిన్న వయసులోనే తమ క్రీడా ప్రతిభను చాటుతూ క్రీడా విమర్శకులచే మన్ననలు పొందుతున్నారు. జనవరి 28న ప్రగతిశీల యువజన సంఘం ఆధ్యర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చదరంగం పోటీలను నిజామాబాద్‌లోని ముదిరాజ్ సంఘంలో చదరంగం క్రీడలను నిర్వహించారు. అండర్-14 విభాగంలో స్విస్‌లిగ్ పద్దతిన నిర్వహించిన ఈ టోర్నీలో స్థానిక విజయ్ హైస్కూల్ విద్యార్థులు ఎన్. యశ్వంత్, తృతీయస్థానం, చిలుక రమ్య ప్రోత్సాహక భహుమతి అందుకున్నారు. జిల్లా బాల భవన్ 40వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రతిభపోటీల్లో భాగంగా చదరంగం ఆటలో సీనియర్ విభాగంలో చిలుక కీర్తన ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. కవితాదివాకర్ 'ఆంధ్రప్రభ'తో తెలిపారు. అతిచిన్న వయసులోనే రాష్ట్రస్థాయికి ఎదిగిన యశ్వంత్, కీర్తన, రమ్యలను విజయ్ విద్యా సంస్థల ప్రమోటర్ అమృతలతతో పాటు ఉపాధ్యాయ బృందం, క్రీడాభిమానులు అభినందిస్తున్నారు.

ఆంధ్రప్రభ

తేదీ: 2-2-2006

16/06

## చదరంగ పోటీల్లో రాణించిన యశ్వంత్, కీర్తనలు

ఆర్మూర్, ఫిబ్రవరి 1: ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చదరంగ పోటీలలో ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు యశ్వంత్, కీర్తనలు మంచి ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవితాదివాకర్ తెలిపారు. నిజామాబాద్‌లోని ముదిరాజ్ సంఘంలో జరిగిన ఈ పోటీలలో అండర్-14 విభాగంలో స్విస్ లీగ్ పద్ధతిన నిర్వహించిన ఈ టోర్ని లో యశ్వంత్ తృతీయస్థానం, రమ్య ప్రోత్సాహక బహుమతి పొందారని అన్నారు. అలాగే జిల్లా బాలభవన్‌లో 40వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పోటీలలో సీనియర్ విభాగంలో తమ పాఠశాల విద్యార్థిని చిలుక కీర్తన ద్వితీయస్థానంలో నిలిచి బహుమతి సాధించిందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో కూడా రాణిస్తున్న యశ్వంత్, కీర్తన రమ్యలను విజయ్ హైస్కూల్ ప్రమోటర్ అమృతలత, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

ఆంధ్రభూమి

తేదీ: 2-2-2006

18/06







## జిల్లాస్థాయి చదరంగ పోటీల్లో 'విజయ్' విద్యార్థుల ప్రతిభ

'ఆర్మూర్ రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాత వార్త): ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు చదరంగం పోటీలలో జిల్లాస్థాయిలో రాణించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవితాదివాకర్ బుధవారం తెలిపారు. పి.వై.యల్. ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించగా యన్. యశ్వంత్ తృతీయ స్థానం, కీర్తన ద్వితీయ బహుమతి, రమ్య ప్రోత్సాహక బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అమృతలత విధ్యార్థులను అభినందించారు.

వార్త

తేదీ: 2-2-2006

17/06



## ముగిసిన ప్రతిభా పాటవ పోటీలు

### విజేతలకు నేడు బహుమతులు:

నిజామాబాద్ కల్చరల్, ఫిబ్రవరి 3 (న్యూస్‌టుడే): నాలుగు రోజులుగా బాల్ భవన్‌లో కొనసాగుతున్న ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం ముగిసాయి...... ఈ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపకురాలు పి. రాజ్యలక్ష్మి, నాట్యాచార్యులు దేవులపల్లి ప్రశాంత్‌కుమార్, ఉమా బాలలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు...............

**నేడు బహూమతి ప్రధానం:**

ముఖ్యఅతిథిగా రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ శాంతసిన్హా, గౌరవ అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి జి. గోపాల్ రెడ్డి, అతిథిగా ఎం.వి పౌండేషన్ (సికింద్రాబాద్) కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి సంస్థ ఉపాధ్యాక్షురాలు నారాయణీ సింహాచలం హాజరవుతారు.

**ప్రతిభా పాటవ పోటీల విజేతలు వీరే:**

సీనియర్స్: సి.హెచ్. హిమబిందు.... **చందరంగం జూనియర్స్:** సి.హెచ్. కీర్తన.... **రంగోళి జూనియర్స్:** కె. అఖిల... **జానపద గేయాలు సీనియర్స్:** విభాగంలో (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)విద్యార్థులు బహుమతులు సాధించారు.

ఈనాడు

తేదీ: 4-2-2006

19/06

## సిక్స్-ఎ-సైడ్ క్రికెట్ జట్ల ఖరారు

నిజామాబాద్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 (న్యూస్‌టుడే): రాష్ట్రస్థాయి ఎంపికపోటీల్లో పాల్గొనే జిల్లా సిక్స్-ఎ-సైడ్ క్రికెట్ సబ్ జూనియర్స్ జట్ల ఎంపిక ఆదివారం జరిగింది...... సిక్స్-ఎ-సైడ్ క్రికెట్ సంఘు కార్యదర్శి ఎం. సురేందర్ తెలిపారు. జిల్లా క్రీడాకారుల ఎంపికను సీనియర్ క్రీడాకారులు మనోహర్, పరమేశ్‌లు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు వివరాలివి:

సబ్‌జూనియర్ విభాగం: మహ్మద్ శహబాజ్, అజారుద్దీన్ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)..........లు ఎంపికయ్యారు.

ఈనాడు

తేదీ: 6-2-2006

20/06

## సిక్స్-ఏ-సైడ్ క్రికెట్ జట్టు ఎంపిక

నిజామాబాద్ క్రైం, ఫిబ్రవరి 5 (ఆన్‌లైన్): నిజామాబాద్ జిల్లా సిక్స్-ఏ-సైడ్ క్రికెట్ జట్టును ఆదివారం సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పరమేష్, మనోహర్‌లు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ కార్యదర్శి ఎన్. సురేందర్ తెలిపారు...............

**సబ్‌జూనియర్ - అండర్-17 బాలురు:** మహ్మద్ షహబాజ్, అజారుద్దీన్ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.

ఆంధ్రజ్యోతి

తేదీ: 6-2-2006

21/06

## జిల్లాస్థాయి సిక్స్ ఎ సైడ్ క్రికెట్ జట్టు ఎంపిక

నిజామాబాద్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త): జిల్లాస్థాయి సిక్స్ ఎ సైడ్ క్రికెట్ జట్టును స్థానిక సెయింట్స్ జూడ్స్ పాఠశాలలో ఎంపికచేసినట్లు అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ తెలిపారు......

**జట్టు వివరాలు:** సబ్‌జూనియర్ (అండర్:17): జట్టు మహ్మద్ షహబాజ్, అజారుద్దీన్ (విజయ్ హైస్కూల్, ఆర్మూర్)లు ఎంపికయ్యారు.

వార్త

తేదీ: 6-2-2006

22/06



## జక్రాన్‌పల్లి క్రీడల్లో ప్రతిభ చూపిన విజయ్ హైస్కూల్ విద్యార్థులు



చదరంగంలో ప్రతిభ చూపిన విజయ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

జక్రాన్‌పల్లి, మార్చి1: జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలు మంగళవారం రాత్రి ముగిసాయి. వీటిలో ఆర్మూర్ మండలం మామిడి పల్లిలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్నారు. 9వ తరగతి చదువుతున్న శశాంక్ చదరంగంలో ప్రథమ స్థానం, అదే తరగతికి చందిన చిలుక కీర్తన ద్వితీయస్థానం పొందగా, రెండవ తరగతికి చెందిన కావ్య ప్రోత్సాహక బహుమతి పొం దింది. ఇదే పాఠశాలకు చెందిన ఆర్ దీప్తి వ్యాసరచనపోటీల్లో తృతీయ, ఉపన్యాస పోటీల్లో చిలుక మానస తృతీయ బహు మతులు పొందారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు కవితా దివాకర్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిఇటీలు గంగా మోహన్, సుజాతలను అభినందించారు.

ఆంధ్రభూమి
**తేదీ: 2-3-2006**

**32/06**




## చదరంగంలో రాణిస్తున్న విద్యార్థులు



చదరంగంలో ప్రతిభ చూపిన విజయ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, మార్చి 1 (న్యూస్ టుడే): మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు చదరంగంలో రాణిస్తున్నారు. జక్రాన్‌పల్లి మండలంలో యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి క్రీడల్లో విజయ్ హైస్కూల్ విద్యార్థులు శశాంక్, చిలుక కీర్తన, చిలుక మానస వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, కావ్య ప్రోత్సాహక బహుమతి పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ కవిత తెలిపారు.

వ్యాసరచనలో ఆర్. దీప్తి ఉపన్యాస పోటీల్లో చిలుక మానస తృతీయ బహుమతులు పొందినట్లు తెలిపారు. విజేతలకు కళాశాలల కరస్పాండెంట్ అమృతలత అభినందనలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈనాడు
**తేదీ: 2-3-2006**

**33/06**

## చదరంగ పోటీలలో విజయ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కవితాదివాకర్

ఆర్మూర్ రూరల్, మార్చి1 (ఆన్‌లైన్): జక్రాన్‌పల్లి మండలకేంద్రంలో గతనెల 27, 28 తేదీలలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్ర శేఖర్ అజాద్ స్మారక జిల్లాస్థాయి పోటీలలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవితాదివాకర్ తెలిపారు. చెస్‌లో ఎల్. శశాంక్ ప్రథమ, సి.హెచ్. కీర్తన ద్వితీయ, మానస తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారన్నారు. వ్యాసరచన, ఉపాన్యాస పోటీలలో సైతం తమ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించారని తెలిపారు. పలు అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఆంధ్రజ్యోతి
**తేదీ: 2-3-2006**

**34/06**

## కాంస్య పతకాన్ని అందుకున్న విజయ్ హైస్కూల్ విద్యార్థులు



జాతీయస్థాయి క్రికెట్‌లో ప్రతిభ కనబర్చిన ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు

ఆర్మూర్, మార్చి 3: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన సిక్స్ ఎ సైడ్ క్రికెట్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి కాంస్య పతకాన్ని సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవితాదివాకర్ తెలిపారు. ఫిబ్రవరి 23వ తేదీనుంచి 26వ తేదీవరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి సిక్స్ ఎ సైడ్ పోటీల్లో అండర్-17 క్రికెట్‌పోటీలకు తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.డి. సాబాజ్ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడని అన్నారు. అలాగే తొమ్మిదవ తరగతి చదువుతున్న సయ్యద్ అజారుద్దీన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారని అన్నారు. వీరిద్దరు ఆల్‌రౌండర్ ప్రతిభ కనబర్చి రాష్ట్ర జట్టు తృతీయస్థానంలో నిలవడానికి కృషి చేశారని ఆమె తెలిపారు. తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాలు అందు కున్న వీరిద్దరికి శిక్షణ ఇచ్చిన పిఇటి గంగా మోహన్‌ను విజయ్ విద్యాసంస్థల ప్రమో టర్ అమృతలత అభినందించారు.

ఆంధ్రభూమి
**తేదీ: 4-3-2006**

**35/06**

## జాతీయ స్థాయిలో విజయ్ విద్యార్థులకు కాంస్య పతకాలు

ఆర్మూర్, మార్చి 3 (కె.ఎన్.ఎన్): పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో ఫిబ్రవరి 23 నుండి 26వరకు జరిగే జాతీయ స్థాయి లో సిక్స్‌ఎసైడ్ అండర్-17 క్రికెట్ టోర్నీలో ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు జట్టు ను విజయవంతంగా నడిపించి కాంస్య పతకాలను పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవితాదివాకర్ శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. విజయ్ హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న ఆర్మూర్ మండలం మామిడిపల్లికి చెందిన విద్యార్థులు రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎం.డి షహబాజ్, సయ్యద్ అజారుద్దీన్‌లు రాష్ట్ర జట్టు తరపున పాల్గొని ఆల్‌రౌండ్‌లో చక్కని ప్రతిభ కనబర్చి ఆంధ్రప్రదేశ్ జట్టుకు విజయానికి కృషిచేసి తృతీయ స్థానాన్ని పొంది కాంస్య పతకాన్ని అందుకున్నారని ఆమె తెలిపారు. రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తున్న విద్యార్థులను, పి.ఇ.టి. గంగా మోహన్‌ను విజయ్ విద్యాసంస్థల ప్రమోటర్ అమృతలత అభినందించారు.

ఆంధ్రప్రభ
**తేదీ: 4-3-2006**

**36/06**

## జాతీయస్థాయిలో.....

ఆర్మూర్ రూరల్, మార్చి3 (ఆన్‌లైన్): గత నెల 23 నుంచి 26 వరకు పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో జరిగిన జాతీయస్థాయి సిక్స్ ఎ సైడ్ క్రికెట్ పోటీలలో ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. పాఠశాలకు చెందిన షాబాజ్, అజారుద్దీన్, రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారన్నారు. రాష్ట్ర జట్టు తృతీయస్థానంలో నిలిచేందుకు దోహదం చేశారని ఆమె తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఆంధ్రజ్యోతి
**తేదీ: 4-3-2006**

**37/06**

**జాతీయ స్థాయిలో 'విజయ్' విద్యార్థులకు పతకాలు**

ఆర్మూర్, రూరల్, మార్చి 3 (ప్రభాత వార్త): ఫిబ్రవరి 23 నుండి 26వరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి సిక్స్ ఎ సైడ్ అండర్-17 క్రికెట్ పోటీలలో ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపడంతో కాంస్య పతకాలు సాధించి నట్లు ప్రిన్సిపాల్ కవితాదివాకర్ గురువారం తెలిపారు. రాష్ట్ర జట్టుకు సాబాజ్, అజారు ద్దీన్ పాల్గొని ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరిచి మన రాష్ట్ర జట్టు తృతీయ స్థానం పొంద డానికి కారకులైన వారికి కాంస్య పతకాలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అమృత లత విద్యార్థులను అభినందించారు.

వార్త

తేదీ: 4-3-2006

38/06

**జాతీయస్థాయిలో విద్యార్థుల ప్రతిభ**



జాతీయస్థాయి టోర్నికి ఎంపికైన ఆర్మూర్ విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు కవిత

ఆర్మూర్ రూరల్, మార్చి 5 (న్యూస్ టుడే): జాతీయస్థాయి సిక్స్ఎసైడ్ అండర్-17 క్రికెట్‌లో ఆర్మూర్ విజయ్ హైస్కూల్ విద్యార్థులు రాణించారు. రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎం.డి.షాబాజ్, సయ్యద్ అజారుద్దీన్ పాల్గొన్నారు. విద్యార్థులను విజయ్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతలత, ప్రధానోపాధ్యాయురాలు టి. కవిత అభినందించారు.

ఈనాడు

తేదీ: 6-3-2006

39/06






# జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్న 'విజయ్' విద్యార్థులు



రాష్ట్రస్థాయిలో ఆడి బహుమతులు పొందిన ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ విద్యార్థులు

ఆర్మూర్, మార్చి 19: ఆర్మూర్ సబ్ డివిజన్‌లో గత ఇరవై ఐదు యేళ్లుగా విద్యా రంగంలో సేవలందిస్తున్న విజయ్ హైస్కూల్ యాజమాన్యం ఇటీవల క్రీడా రంగంపై దృష్టి నిలపడంతో జాతీయస్థా యిలో ఎందరో క్రీడాకారులు తమ నైపు ణ్యాన్నిచాటి రాష్ట్రానికి పేరు తెస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల అనగానే చదువుకోవడమే గుర్తుకు వచ్చే ఈరోజుల్లో పాఠశాలలో ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి చదువుతోపాటు మానసిక వికాసాన్ని విద్యార్థులకు కలిగిస్తున్నారు. ఈ సంవత్స రంలోనే ఏడుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలో యాభై మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఆటలు ఆడి తమ ప్రతిభను చాటారు. 8వ తరగతి చదువుతున్న ఎస్ హర్షిణి జూన్ నెలలో చెన్నైలో జరిగిన వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రానికి సిల్వర్ మెడల్ అవార్డును అందుకుంది. 10వ తరగతి చదువుతున్న బి. సునీల్ జూన్‌లో హర్యా నాలో జరిగిన సిక్స్ ఎ సైడ్ క్రికెట్ పోటీ ల్లో ఆడి నాలుగవ స్థానంలో నిలిచాడు. నవంబర్ నెలలో గోవాలో జరిగిన బేస్ బాల్ క్రీడల్లో 9వ తరగతి చదువుతున్న కె. అఖిల, 10వ తరగతి చదువుతున్న నారేశ్వర్ రాష్ట్రం తరపున ఆడగా, 9వ తరగతి చదువుతున్న విక్రమ్‌రెడ్డి ఫిబ్ర వరిలో జరిగిన హాకీ క్రీడల్లో రాష్ట్రం తరపున ఆడాడు. రాష్ట్రస్థాయిలో జరిగిన క్రీడల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరిగిన మినీ వాలీబాల్ పోటీల్లో ఎస్. హర్షిణి, అఖిల, అన్వేష్, యశ్వంత్, నరేశ్వర్, స్పందన, ప్రవళిక, సాయి భరద్వాజ్, వినయ్ కుమార్, ప్రవీణ్, సుమాలిక, కవిత, శ్రీనితిన్, అజారుద్దీన్, రాకేష్‌లు మంచి నైపుణ్యం చూపారు. నవంబర్ 2005 సంవత్సరంలో తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగిన క్రీడల్లో పాఠశాల నుంచి హర్షిణి, సుమాలికలు ఆడారు. అదే నెలలో జరిగిన అండర్-18 పోటీల్లో జిల్లా తరపున ఈ పాఠశాలకు చెందిన హర్షిణి, మనస్విని, విజయ కుమారి, ఆదిలక్ష్మి, సుమాలిక, అజారు ద్దీన్‌లు ఆడారు. గత డిసెంబర్ నెలలో రంగారెడ్డి జిల్లా బండ్ల గూడలో జరిగిన క్రీడల్లో సైతు ప్రవళిక, హర్షిణి, సుమలు పాల్గొన్నారు. ఈ క్రీడా కారిణులే కృష్ణాజిల్లా విజయవాడలో జరిగిన వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారు. బేస్‌బాల్ క్రీడల్లో మన జిల్లాలోని ధర్మారం లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో నాగేశ్వర్, అఖిల, సునీల్, షాబాజ్, దివ్యలు మంచి ప్రావీణ్యం చూపారు. డిసెంబర్ నెలలో గుంటూర్ జిల్లా చిలకలూరిపేటలో జరిగిన అండర్-14 క్రీడల్లో విజయ్, రాహుల్, శిరీషలు జిల్లా తరపున ఆడారు. సాఫ్ట్‌బాల్ క్రీడల్లో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌లో జరిగిన క్రీడల్లో జిల్లా తరపున సాబాజ్, విక్రమ్‌రెడ్డి, దివ్య, అఖిల, నితిన్, దీపక్, ప్రతాప్, సౌమ్య, వినీష్, సుందర్‌లు పాల్గొన్నారు. హాకీలో నెల్లూర్ జిల్లాలో జరిగిన క్రీడల్లో విక్రమ్‌రెడ్డి, నాగేశ్వర్‌లు ఆడారు. డిసెంబర్ నెలలో అండర్-14 విభాగంలో జరిగిన క్రీడల్లో నవీనా మునిరాజ్, సిద్ధివినాయక్, ఉమారాణిలు, బాస్కెట్‌బాల్‌లో తూర్పుగోదావరి జిల్లా ఏలూరులో అక్టోబర్ నెలలో జరిగిన క్రీడల్లో శాబాజ్, నాగేశ్వర్, అఖిలలు ఆడారు. కడప జిల్లాలో జరిగిన క్రీడల్లో స్పందన ఒమెర్ బహనన్, ఫుట్‌బాల్ క్రీడల్లో భాగంగా విజయవాడలో వినయ్ కుమార్, త్రోబాల్‌లో కుబీర్‌కుమార్‌లు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన క్రీడల్లో జావెర్ ఖాన్, శిరీష, అగ్జర్, నవీన్‌లు పాల్గొన్నారు. ఇవే ఆటలు కాకుండా క్రికెట్, తైక్వాండో, చెస్, క్రీడల్లో కూడా ఈ పాఠశాలలకు చెందిన విద్యా ర్థులు బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు చిత్తూరులో జరుగగా, ఈ పాఠశాలకు చెందిన హర్షిణి బంగారు పతకాన్ని సాధించింది. పాఠశా లలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. గంగామోహన్, ఎం. సుజాత లను పాఠశాల ప్రిన్సిపాల్ కవితాదివాకర్, కరెస్పాండెంట్ అమృతలత ప్రత్యేకంగా అభినందించారు.

ఆంధ్రభూమి

తేదీ: 20-3-2006

40/06

## వాలీబాలిక.... ఈ సుమాలిక

ఆటలో అడుగిడిన తొలి ఏడాదిలోనే ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో 2005మేలో జరిగిన రాష్ట్రస్థాయి మినీ వాలీబాల్ టోర్న మెంట్‌లో పాల్గొంది. ఆ తర్వాత అదే ఏడాది నవంబరులో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన సీనియర్ టోర్నీలో పాలు పంచుకుంది. 2005 డిసెంబర్‌లో రంగారెడ్డి జిల్లా బండ్ల గూడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 పాఠశాలల టోర్నీ లో పోటిపడింది. ఇదే నెలలో నిర్మల్‌లో జరిగిన (అండర్-15) జూనియర్ టోర్నీలో, 2006 జనవరిలో విజయవాడ లో జరిగిన అండర్-16 రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడల వాలీబాల్ టోర్నీలో పాల్గొని ప్రతిభ చాటింది................

విజయ్ హైస్కూల్‌లో ప్రస్తుతం అయిదో తరగతి చదువుతున్న సుమాలిక పాఠశా లలో చక్కని క్రీడా వాతావరణం ఉండడం. పి.ఇ.టి గంగామోహన్ శిక్షణ తోడవ్వడంతో కొద్దిరోజుల్లోనే ప్రతిభ చూపసాగింది. ఆటతో పాటు కంప్యూటర్‌లోను ఈ బాలిక రాణిస్తుంది. చదువుల్లోనూ మొదటి ర్యాంకు సాధిస్తోంది.

**పెద్ద క్రీడాకారిణిని అవుతా: సుమాలిక..**

వాలీబాల్ ఆటలో పెద్ద క్రీడాకారిణిని అవుతా, నాన్న అమ్మలకు ఇష్టమైనవే నాకు ఇష్టం. రోజు పాఠశాలలో రెండు గంటలపాటు ప్రాక్టీస్ చేస్తుంటా నాతోటి విద్యార్థినులు ఎన్నో ఆటలు ఆడుతుంటా రు. నేను మాత్రం ఒక్క వాలీబాలే ఆడు తుంటా, అందుకే ఎన్నో బహుమతులు అందుకున్నా.

**క్రీడ**

**గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ఇద్దరు క్రీడాకారిణులు భవిష్యత్తులో జిల్లాపేరు ప్రఖ్యాతులను ఇనుమడించను న్నారు. ఒకరు తొమ్మిదేళ్ళవయస్సులోనే తన ప్రతిభ అద్భుతాలు చేస్తుంటే మరొకరు ఇప్పటికే జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. జిల్లా క్రీడా రంగంపై ఇప్పటికే తమదైన ముద్ర వేసిన ఇద్దరు క్రీడాకారిణుల ప్రస్థానమిది.**

**-న్యూస్‌టుడే, నిజామాబాద్ స్పోర్ట్స్**





## విజయాలు హర్షిణి సొంతం

వాలీబాల్ క్రీడలో జిల్లా ఆణిముత్యం హర్షిణి. పేరుకు తగ్గట్టుగానే హర్షించే విజయాలు ఆమె ఖాతాలో చేరాయి. పాఠశాల స్థాయిలోనే పలు విజయాలు సొంతం చేసుకొని జాతీయస్థాయికి ఎదిగిన హర్షిణి ఇటీవల గణతంత్ర దినోత్సవాల సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా ఉత్త మ క్రీడాకారిణిగా 'ప్రతిభ' అవార్డు స్వీక రించింది. ఇప్పటి వరకు ఎనమిది రాష్ట్రస్థాయి పోటీలు, ఒకమారు జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. జాతీయస్థాయి పోటీల్లో వెండి పతకం సాధించింది.

**వాలీబాల్+అథ్లెటిక్స్+త్వైకొండో**

ఈ వాలీబాల్ అమ్మాయి అథ్లెటిక్స్ త్వైకొండో క్రీడల్లోను రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించింది. 2005 డిసెంబర్‌లో కడపలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్ పాఠశాలల అథ్లెటిక్స్ క్రీడాపోటీల్లో 100, 200 మీటర్ల పరుగుపందాలతో పాటు హైజంప్‌లో పోటీపడింది. అలాగే అంతకు ముందు జులైలో చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి త్వైకొండో టోర్నీలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.



**వాలీబాల్.... విజయాలు**

2004లో తొలిసారి కృష్ణా జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడల్లో పాల్గొంది. 2005లో ఏకంగా ఆరు టోర్నీలలో పోటీ పడింది. శ్రీకాకుళం, నిర్మల్ (ఆదిలాబాద్), కాకినాడ, కరీంనగర్, రంగారెడ్డి, నిర్మల్ (ఆదిలాబాద్)లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ టోర్నీలకు ప్రాతినిధ్యం వహించిన జిల్లా బాలికల జట్టుకు నాలుగు మార్లు 'కెప్టెన్'గా వ్యవహరించింది. జూన్-2005లో చెన్నైలో జరిగిన నేషనల్స్ రాష్ట్రజట్టు రెండోస్థానంలో నిలవడంతో వెండి పతకం లభించింది.



ఈనాడు

**తేదీ: 23-3-2006**

41/06



*Kabaddi practice - 2005-06*






*L. Kavya - VIII A1 - under 14 A.P team in National level Soft ball.*



*Winners (Sub-junior girls) at Mandal level - 2005-06*



*Kabaddi practice - 2005-06*

## జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్న 'విజయ్' విద్యార్థులు



పథకాలు సాధించిన విజయ్ విద్యార్థులతో ప్రిన్సిపాల్ కవితా దివాకర్

ఆర్మూర్, మార్చి 28: ఆర్మూర్ సబ్ డివిజన్‌లో గత రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగం అభివృద్ధికై కృషిచేసిన విజయ్ హైస్కూల్ యాజమాన్యం చదువుతోపాటు, విద్యార్థుల మానసిక వికాసాన్ని పెంపొందించడానికి క్రీడారంగంపై దృష్టి నిలపడంతో జాతీయస్థాయిలో ఎందరో విద్యార్థులు ఉత్తమ క్రీడాకారులుగా తమ నైపుణ్యాన్ని, ప్రతిభను చాటి పాఠశాలకే కాక నిజామాబాద్ జిల్లాతోపాటు మన రాష్ట్రానికికూడా పేరు తెస్తున్నారు. పాఠశాలలో నియమింపబడిన ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడారంగంలో పిల్లలను చురకత్తుల్లా దూసుకుపోయేలా శిక్షణనిస్తున్నారు. ఈ సంవత్సరంలోనే వందకు పైగా విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడల్లో తమ ప్రావీణ్యాన్ని చాటుకున్నారు. 8వ తరగతి చదువుతున్న ఎస్. హర్షిణి జూన్ నెలలో చెన్నైలో జరిగిన వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రానికి సిల్వర్ మెడల్ సాధించి, జనవరి 26న కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ అవార్డును అందుకోగా, 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న బి. సునీల్ సిక్స్-ఏ-సైడ్ క్రికెట్ పోటీల్లో ఆడి నాల్గవ స్థానంలో నిలిచాడు. నవంబర్ నెలలో గోవాలో జరిగిన బేస్‌బాల్ క్రీడల్లో 9వ తరగతి చదువుతున్న కె. అఖిల, 10వ తరగతి చదువుతున్న నాగేశ్వర్ రాష్ట్రం తరఫున ఆడగా 9వ తరగతి చదవుతున్న విక్రమ్‌రెడ్డి, ఫిబ్రవరి నెలలో జరిగిన హాకీ క్రీడల్లో రాష్ట్రం తరపున ఆడాడు. అలాగే ఎం.డి. షాబాజ్, సయ్యద్ అజారుద్దీన్ (9వ తరగతి)లు ఫిబ్రవరి 2006లో పంజాబ్‌లో జరిగిన క్రికెట్‌లో పాల్గొని కాంస్య పథకం సాధించాడు.

రాష్ట్రస్థాయిలో జరిగిన క్రీడల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో జరిగిన మినీ వాలీబాల్ పోటీల్లో ఎస్. హర్షిణి, అఖిల, అన్వేష్, యశ్వంత్, నాగేశ్వర్, స్పందన, ప్రవళిక, సాయి భరద్వాజ్, వినయ్‌కుమార్, ప్రవీణ్, సుమాలిక, కవిత, శ్రీనితిన్, అజారుద్దీన్, రాకేష్‌లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 2005 నవంబర్‌లో జరిగిన తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జరిగిన క్రీడల్లో పాఠశాల నుండి హర్షిణి, సుమాలిక ఆడారు. అదే నెలలో జరిగిన అండర్-18 పోటీల్లో జిల్లా తరపున హర్షిణి మనస్విని, విజయ కుమారి, ఆదిలక్ష్మి, సుమాలిక, అజారుద్దీన్‌లు ఆడారు. డిసెంబర్ నెలలో రంగారెడ్డిజిల్లా బండ్లగూడెంలో జరిగిన క్రీడల్లో సైతం ప్రవళిక, హర్షిణి, సుమలు పాల్గొన్నారు. ఈ క్రీడాకారిణులే కృష్ణాజిల్లా విజయవాడలో జరిగిన వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారు. బేస్‌బాల్ క్రీడల్లో నిజామాబాద్‌లోని ధర్మారంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో నాగేశ్వర్ అఖిల, సునీల్, షాబాజ్, దివ్యలు తమ ప్రతిభను కనబర్చారు. హాకీలో నెల్లూరు జిల్లాలో జరిగిన క్రీడల్లో విక్రమ్‌రెడ్డి నాగేశ్వర్‌లు ఆడారు. అండర్-14 విభాగంలో జరిగిన క్రీడల్లో సవినా మణిరాజ్, సిద్ధి వినాయక్, ఉమారాణిలు బాస్కెట్‌బాల్ తూర్పుగోదావరి జిల్లా ఏలూరులో అక్టోబర్ నెలలో జరిగిన క్రీడల్లో షాబాజ్, నాగేశ్వర్, అఖిలలు ఆడారు. కడప జిల్లాలో జరిగిన క్రీడల్లో స్పందన ఒమేర్ బహనన్ ఫుట్‌బాల్ క్రీడల్లో విజయవాడలో వినయ్ కుమార్, త్రోబాల్‌లో కుబీర్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఈ క్రీడలే కాకుండా క్రికెట్, చెస్, తాయికొండో క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన ఘనత కూడా విజయ్ హైస్కూల్ పాఠశాలకు దక్కిందని, ఇలా తమ పాఠశాల అన్నింటిలో ముందంజలో ఉండేట్లుగా ప్రోత్సహించే ప్రిన్సిపాల్ కవితా దివాకర్ క్రీడాకారులను చురకత్తుల్లా తయారు చేసిన వ్యాయామ ఉపాధ్యా యులు ఎం. గంగామోహన్, ఎం. సుజాత లను కరస్పాండెంట్ అమృతలత అభినందించారు.

ఆంధ్రప్రభ

తేదీ: 29-3-2006

42/06

## వేసవి విడిదికి శిక్షణ శిబిరాలు



కమ్మర్‌పల్లిలో క్రీడాకారులతో కరాచలనం చేస్తున్న ఎంపిడివో, ఎమ్మార్వో

ఆర్మూర్‌టౌన్, మే2 (ఆన్‌లైన్): విద్యార్థుల కోసం ఆర్మూర్‌లో విజయ్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం వేసవి వాలీబాల్ క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరం నెలాఖరు వరకు కొనసాగుతుంది. ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవితా దివాకర్, కోచ్ గంగామోహన్‌లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

తేదీ: 3-5-2006

43/06

## జాతీయస్థాయి పోటీలకు హర్షిణి



నిజామాబాద్ స్పోర్ట్స్: మే 7 (న్యూస్‌టుడే): జాతీయస్థాయి అండర్-14 వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారిణి హర్షిణి ఎంపికయింది. ఈ టోర్నీ ఈనెల 9 నుంచి 22 వరకు బెంగుళూరులో జరుగనుంది రాష్ట్రజట్టును ఎంపిక చేసేందుకు ఈ నెల 1 నుంచి 7 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రాబబుల్స్‌తో సన్నద్ధ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో హర్షిణి రాణించడంతో జాతీయ టోర్నీకి ఎంపిక చేశారు. హర్షిణి ఆర్మూర్‌లోని విజయ్ హైస్కూల్‌లో చదువుతోంది గతంలోను రాష్ట్ర, జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించుకున్న ఘనత వుంది. ఈ పాఠశాల పి.ఇ.టి.లు సుజాత, గంగామోహన్‌ల శిక్షణ ఈ బాలికకు ఎంతో తోడ్పడింది. జాతీయపోటీలకు ఎంపికైన హర్షిణిని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కవితాదివాకర్, పాఠశాల యాజమాన్యం అమృతలత, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి జి. ఉమామహేశ్వర్ రెడ్డిలు అభినందించారు. టోర్నీలో పాల్గొనేందుకు హర్షిణి ఆదివారం బయల్దేరి వెళ్లింది.

ఈనాడు

తేదీ: 6-5-2006

44/06










# ఆరితేరిన ఆటగాళ్లు



**అందివచ్చిన అవకాశాలను సద్వినియోగ పరుచుకొని క్రీడల్లో ఎదుగుతున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, శిక్షకుల సహకారం వెరసి వీరిని ఆటల్లో ఆరితేరేలా చేసింది. దీక్ష పట్టుదలలే వీరి క్రీడాస్త్రాలు. అందుకు రాష్ట్ర జాతీయ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. ప్రభుత్వ సహకారం, మెరుగైన క్రీడా సౌక ర్యాలు అందుబాటులో ఉంటే క్రీడల్లో సత్తాను చాటేందుకు సిద్ధమంటున్నారు. హాకీలో విక్రంరెడ్డి, బేస్‌బాల్‌లో అఖిల, చదరంగంలో చిల్కకీర్తన ఈ కోవకు చెందినవారే........ వీరి విజయాలు కొత్తవారికి స్ఫూర్తి కలిగిస్తాయానడంలో సందేహం లేదు.**

**హాకీ ఆణిముత్యం విక్రం:**

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన విక్రం రెడ్డి హాకీలో జాతీయస్థాయికి ఎదిగి ప్రతిభను చాటుతున్నాడు. జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన విక్రం ఆర్మూర్‌లో విజయ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. తల్లిదండ్రులు గంగామణి, గంగారెడ్డిలు విక్రమ్‌ను ఆటల్లో సైతం ప్రోత్సహించడంతో 2004 నుంచి నేటి వరకు ఆరు రాష్ట్రస్థాయిపోటీల్లో పాల్గొని తన సత్తాను చాటాడు. అండర్ 12, అండర్-17 జాతీయస్థాయి హాకీ టోర్నీల్లోనూ పోటీ పడ్డాడు. పాఠశాల యాజమాన్యం పి.ఇ.టిల ప్రోత్సాహం, హాకీ శిక్షకులు హన్మంతు హర్షవర్ధన్‌రెడ్డిల సహకారం ఈ క్రీడాకారున్ని హాకీలో ఎదిగేలా చేసింది.

**బహు క్రీడా ధీశాలి... అఖిల**

ఒక్క క్రీడాంశంలోనే రాణించడం కష్టం... అలాంటిది అఖిల బాస్కెట్‌బాల్, చెస్, వాలీబాల్, బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ ఇలా అయిదు క్రీడాంశాల్లో రాణిస్తూ అందరిని ముక్కున వేలేసుకునేలా చేస్తుంది. అఖిల బేస్‌బాల్‌లో జాతీయస్థాయికి ఎదిగింది. మిగతా క్రీడాంశాల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పోటీపడింది. జక్రాన్‌పల్లి గ్రామానికి చెందిన అఖిలది వ్యవసాయ కుటుంబమే. తల్లిదండ్రులు లక్ష్మి, మోహన్‌రెడ్డిలు కూతురి చదువుతోపాటు ఆటల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న అఖిల 2005 ఒక సంవత్సరంలోనే అయిదు క్రీడాంశాల్లో రాష్ట్రస్థాయికి పోటీ పడటం విశేషం.

**చదరంగం..... కీర్తన**

చదరంగంలో ప్రతిభను చాటుతోంది. చిల్క కీర్తన. కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది చిల్క కిష్టయ్య తన కూతురును ఆటల్లో తీర్చిదిద్దాలని నిర్ణయించి కీర్తనకు ఇష్టమైన చదరంగంలో ప్రోత్సహిస్తున్నారు. 2005లో మొదటిసారి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని అండర్-13లో రెండో స్థానం సాధించింది. ఇక అటు నుంచి పోటీపడ్డ ప్రతి టోర్నీలోనూ పతకాలు గెలుచుకుంది. రాష్ట్రస్థాయి పోటీలో పోటీపడి ఏడో స్థానాన్ని పొందింది. ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న కీర్తన చదరంగంలో గట్టిపట్టు పడతానుంటుంది.

ఈనాడు
**తేదీ: 12-5-2006**

45/06

**జాతీయస్థాయి క్రికెట్‌లో రాణించిన**
## విజయ్ హైస్కూల్ విద్యార్థులు



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్




ఆర్మూర్ రూరల్, మే 13 (ఆన్‌లైన్): ఇటీవల హర్యానా రాష్ట్రంలోని గుర్‌గావ్‌లో జరిగిన జాతీయస్థాయి డబుల్ వికెట్ టోర్నమెంట్‌లో ఆర్మూర్ విజయ్ హైస్కూల్ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ కవితాదివాకర్ తెలిపారు. పాఠశాలకు చెందిన బి. సునీల్, ఎస్. నరేశ్వర్‌లు రాష్ట్రజట్టులో పాల్గొని ద్వితీయ స్థానం సాధించారన్నారు. జాతీయ స్థాయిలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్‌ను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

ఆంధ్రజ్యోతి
**తేదీ: 14-5-2006**

46/06

## జాతీయస్థాయి డబుల్ వికెట్ టోర్నీలో ఆర్మూర్ విద్యార్థుల ప్రతిభ



జాతీయస్థాయిలో ఆర్మూర్‌లోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు

ఆర్మూర్, మే 13: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి డబుల్ వికెట్ క్రికెట్ టోర్నమెంట్‌లో జయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత దివాకర్ విద్యార్థులను అభినందించారు. ఏప్రిల్ 28వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు హర్యానా రాష్ట్రంలోని గోర్‌గావ్‌లో జరిగిన జాతీయస్థాయి డబుల్‌వికెట్ క్రికెట్ టోర్నమెంట్‌లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు బి. సునీల్, ఎస్. నరేశ్వర్‌లు ఆంధ్రప్రదేశ్ జట్టులో పాల్గొని ద్వితీయ స్థానం పొందారని ఆమె తెలిపారు. గోర్‌గావ్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిఇటిలు గంగామోహన్, మల్లేష్‌లను ఆమె అభినందించారు.

ఆంధ్రభూమి
**తేదీ: 14-5-2006**

47/06

**వైభవంగా అన్నమయ్య జయంతి**
## సంకీర్తనల యజ్ఞం



అన్నమయ్య కీర్తనలు గానం చేస్తున్న చిన్నారులు
(భావన, 6వ తరగతి విజయ్ హైస్కూల్, ఆర్మూర్)

సిద్దిపేట (కల్చరల్)మే, 13 (ఆన్‌లైన్): తాళ్ళపాక అన్నమాచార్యులు 598వ జయంతి సందర్భంగా సిద్దిపేటలో శనివారం వైభవంగా సంకీర్తన యజ్ఞం జరిగింది రాష్ట్ర సాంస్కృతికశాఖ, సిలికానాంధ్ర, స్వరసాధన సంగీత విద్యాలయం సంయుక్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాయి........................................ ....................

ఆంధ్రజ్యోతి
**తేదీ: 14-5-2006**

48/06